రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు దేవేంద్ర ఎంపిక

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చిక్కాల హై స్కూల్ విద్యార్థి ఇల్లా దేవేంద్ర అండర్-14 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడని హెచ్ఎం నాగేశ్వరావు సోమవారం తెలిపారు. ఇటీవల ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గోపన్నపాలెంలో కబడ్డీ అండర్-14 బాలుర విభాగంలో జరిగిన కబడ్డీ పోటీల్లో తమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి ఇల్లా దేవేంద్ర పాల్గొని ప్రతిభ కనబర్చాడని తెలిపారు. దీంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఎంపికైన విద్యార్థినిని, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాధరరావును హెచ్ఎం అభినందించారు.

కష్టాల కౌలు

- అందని కౌలుదారు కార్డులు
- కొనుగోలు కేంద్రాల్లో తప్పని ఇబ్బందులు
- దళారుల వైపే కౌలుదారుల చూపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ధాన్యం అమ్ముకునేందుకు ఈ ఏడాదీ కౌలు రైతులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ప్రభుత్వ నిబంధనలు వారికి అడ్డు గోడలుగా నిలుస్తున్నాయి. ప్రతి ఏటా ధాన్యం అమ్ముకునేందుకు నెలల తరబడి వేచి చూస్తున్నారు. చేసేది లేక తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవల్సిన పరిస్థితి. జిల్లాలో కౌలు రైతులు 3.50 లక్షల మంది వరకూ ఉన్నారు. అధికారిక గణాంకాల ప్రకారం ఖరీఫ్‌లో 5.93 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. సాగు విస్తీర్ణంలో 80 శాతానికి పైగా కౌలు రైతులే సాగు చేస్తున్నారు. రెండు పంటలకు గాను 20 నుంచి 30 బస్తాల చొప్పున కౌలు చెల్లిస్తూ, మిగిలిన పంట అమ్ముకుని జీవనోపాధి పొందుతున్నారు. ఎకర సాగుకు అక్షరాల రూ.45వేల వరకూ పెట్టుబడికి ఖర్చు చేస్తున్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయడంలో సబ్సిడీలు, రుణాలు నుంచి మొదలై చివరికి పంట అమ్ముకునే వరకూ వారికి ఏటా ఇబ్బందులు తప్పట్లేదు.

దళారులను ఆశ్రయించక తప్పదు

రైతు సేవా కేంద్రాలు, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు కౌలు రైతు గుర్తింపు కార్డులతో పాటు, ఆ భూమి ఆన్‌లైన చేయాల్సి ఉంటుంది. 1.15 లక్షల మందికి కౌలుదారు కార్డులు ఇవ్వాల్సి ఉండగా 52 వేల మందికి మాత్రమే సిసిఆర్‌సి కార్డులు అందించింది. భూ యజమాని అంగీకార పత్రాలు లేకపోవడంతో అత్యధిక మంది కౌలుదారు కార్డులకు అర్హత కోల్పోతున్నారు. దీంతో వారు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించుకునే వీలులేకుండా పోయింది. గత పంటకూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో రబీలో ప్రభుత్వ మద్దతు ధరకు 30 శాతం నుంచి 40 శాతం తక్కువకు అమ్ముకోవాల్సి వచ్చింది. కోతల సమయంలో వర్షాలు కురవడంతో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎకరా పంటకు 25 బస్తాల దిగుబడి వచ్చింది. అయితే ఆర్ఎస్‌కెలో ఎకరాకు 20 బస్తాలకే పరిమితం కావడంతో అదనపు పంట ఇంటికే పరిమిత మైంది. గత అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని కోరుతున్నారు.



యజమాని పేరుతోనే ఈక్రాప్ నమోదు

కౌలు గుర్తింపు కార్డు లేదు. కావున భూమి యజమాని పేరుతో ఈ క్రాప్ నమోదు జరిగింది. 8 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేశాను. రైతు సేవా కేంద్రంలో ఈ క్రాప్ ఆధారంగానే కొనుగోలు జరుగుతోంది. భూమి యజమాని అందుబాటులో లేకపోవటంతో వ్యాపారులకు విక్రయించాను. రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు జారీ చేస్తే కొంత ఉపశమనం లభించేది.

- కె. వెంకటేశ్వరరావు, కౌలు రైతు

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు

ఈ క్రాప్‌లో నమోదుతో అన్ని ప్రయోజనాలను కౌలుదారులకు వర్తింపజేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. కాని క్షేత్రస్థాయిలో అమల్లోకి వచ్చేసరికి అన్నింటికీ సిసిఆర్‌సి కార్డునే ప్రామాణికంగా యంత్రాంగం తీసుకొంటోంది. మరో వైపు తేమ శాతం సమస్య తలెత్తుతోంది. జిల్లాలో రైతులకు ధాన్యం ఆరబెట్టుకునేందుకు ఎటువంటి సౌకర్యాలు లేవు. దీంతో కళ్లాల్లోనూ, రోడ్లపైనా ఆరబెట్టుకోవల్సి వస్తుంది. కొన్ని సార్లు తేమ శాతాన్ని సాకుగా చూపించి ధాన్యం కొనుగోలు ఆలస్యం చేస్తున్నారు. ధాన్యం కోసిన అనంతరం నిల్వ చేసుకునే సౌకర్యాలు లేక రైతులు దళారులను ఆశ్రయించక తప్పటం లేదు. అదే విధంగా సాంకేతిక సమస్యలు, గన్నీ బ్యాగుల కొరత వంటి సమస్యలు గతేడాది ఇబ్బందులు తప్పలేదు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులు వేడుకుంటున్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నిబంధనలను సడలించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ప్రభుత్వ యంత్రాంగం నేరుగా వ్యవసాయ భూముల్లోకి వెళ్లి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఈ క్రాప్ ఆధారంగా కొనుగోళ్లు

ఈ క్రాప్ ఆధారంగా కొనుగోలు జరుగుతుంది. జిల్లాలో 100 శాతం ఈ క్రాప్ పూర్తయింది. ఇప్పటి వరకు 10 మండలాల్లో వరి కోతలు జరుగుతున్నాయి. 53 రైతు సేవా కేంద్రాలలో 380 మంది రైతుల నుంచి 3052 టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది. దీనికి సంబంధించి రూ.7.23 కోట్లకు రూ.1.92 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలో రైతులకు నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నాము.

- గణేష్‌కుమార్, జనరల్ మేనేజర్, పౌరసరఫరాల శాఖ, తూ.గో జిల్లా

కుళ్లిన వరి కంకులను బృందానికి చూపుతున్న రైతు

చిట్యాలలో కేంద్ర బృందం పర్యటన

తుపాను పంట నష్టం పరిశీలన

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని చిట్యాల గ్రామంలో కేంద్ర బృందం సోమవారం పర్యటించింది. మొంథా తుపాను ప్రభావం వల్ల జరిగిన పంట నష్టాన్ని పరిశీలించింది. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.పొన్నుసామి, జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఎంఎడిటిఇ, సిడబ్ల్యూసి డైరెక్టర్ శ్రీనివాసు భైరి, విద్యుత్ మంత్రిత్వ శాఖ సిఇఎ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తి సింగ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌మీనా ఈ బృందంలో ఉన్నారు. గ్రామంలోని ముంపునకు గురైన వరి, మినుము పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టాన్ని తెలుసుకున్నారు. మండలంలో మినుము పంట 254.50 ఎకరాలు, వరి పంట 860.72 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు వ్యవసాయ అధికారులు బృందం దృష్టికి తీసుకెళ్లారు. సుమారు రూ.1.20 కోట్ల వరకూ నష్టం వాటిల్లిందన్నారు. బృందం వెంట రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారి డిల్లీ రావు, కలెక్టర్ కీర్తి చేకూరి, జెసి వై.మేఘ స్వరూప్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, జిలా పౌర సరఫరాల శాఖ మేనేజర్ గణేష కుమార్, ఆర్‌డిఒ రాణి సుస్మిత తదితరులున్నారు.

సాన్స్ ప్రోగ్రాం-2025 పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సాన్స్ ప్రోగ్రాంక్ష్మ2025(సోషల్ అవేర్నెస్ అండ్ యాక్షన్ ప్లాన్ టూ న్యూట్రలైజ్ నిమోనియా సక్సెస్ఫుల్లీ) పోస్టర్లను కలెక్టర్ కీర్తి చేకూరి, జెసి వై.మేఘాస్వరూప్ సోమవారం ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ 'న్యుమోనియా, కుష్ఠ వంటి వ్యాధులు పూర్తిగా నివారించగలిగినవే అన్నారు. వీటిపై అవగాహన పెంచుకుని, సమయానికి వైద్యులను సంప్రదించడం ద్వారా వీటిని నివారించొచ్చన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం 2019 నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. నవంబర్ 12 నుంచి ఫిబ్రవరి 28 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన ప్రచారం కొనసాగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలో ఐదేళ్లలోపు వయస్సు గల 1,27,074 మంది పిల్లల ఆరోగ్య పరిస్థితిని ఎఎన్ఎం, ఆశ, సిహెచ్ఒలు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తారన్నారు. న్యుమోనియా లక్షణాలు గల పిల్లలకు తక్షణ చికిత్స అందిస్తారన్నారు.

బ్రౌన్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ప్రపంచానికి తెలుగు సాహిత్యాన్ని పరిచయం చేసిన మహనీయుడు సిపి బ్రౌన్ అని, ఆయన చేసిన సేవలు మరువలేనివి అని రాజమహేంద్రవరం కార్పొరేషన్ కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జయంతిని నగరపాలక సంస్థ కార్యాలయంలోని పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించారు. బ్రౌన్ చిత్రపటానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తెలుగులో మాట్లాడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సిపి బ్రౌన్ తెలుగు భాషను ప్రేమించారని, తెలుగు భాష కోసం తన జీతాన్ని, జీవితాన్ని త్యాగం చేశారన్నారు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికీ తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారని చెప్పుకొచ్చారు. అనంతరం పలువురు వక్తలు తెలుగు భాషకు సిపి బ్రౌన్ అందించిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఇన్‌ఛార్జి ఎస్ఇ రీటా, ఎంహెచ్ఒ వినూత్న, డిప్యూటీ డైరెక్టర్(అమృత్) రామారావు, మేనేజర్ ఎమ్‌డి అబ్దుల్ మలిక్, రెవెన్యూ అధికారి సిహెచ్.శ్రీనివాసరావు, ఇఇలు మదర్షా అలీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బ్రౌన్‌కు నివాళులర్పిస్తున్న కమిషనర్ రాహుల్‌మీనా

అర్జీదారులతో మాట్లాడుతున్న కమిషనర్

సకాలంలో అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని రాజమహేంద్రవరం నగర కమిషనర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించారు. మొత్తం 24 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజినీరింగ్‌కి సంబంధించి 6, రెవెన్యూకి సంబంధించి 5, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 2, పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి 6, వార్డు సచివాలయాలకు సంబంధించి 5 ఉన్నాయి. ప్రజలు అందజేసిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కమిషనర్ అన్నారు. ఫిర్యాదుదారుల నుంచి కచ్చితమైన ధ్రువపత్రాలు తీసుకోవాలన్నారు. ఒకే సమస్యకు సంబంధించి ప్రజలు పలుమార్లు అర్జీలు అందజేయాల్సిన అవసరం లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలకు లోబడి పరిష్కరించలేని వాటి గురించి సంబంధిత అర్జీదారులకు తెలియజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, ఇన్‌ఛార్జి ఎస్ఇ రీటా, ఎంహెచ్ఒ వినూత్న, మేనేజర్ ఎమ్‌డి అబ్దుల్ మాలిక్, రెవెన్యూ అధికారి సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అథ్లెటిక్ పోటీలను ప్రారంభిస్తున్న నన్నయ యూనివర్శిటీ విసి ప్రసన్నశ్రీ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియేట్ అథ్లెటిక్స్ 2025-26 చాంపియన్‌షిప్ కమ్ యూనివర్సిటీ టీమ్ సెలెక్షన్ పోటీలు సోమవారం రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజమహేంద్రవరం అథ్లెటిక్స్ అసోసియేషన్ సహకారంతో వీటిని నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విసి ఎస్. ప్రసన్నశ్రీ ముఖ్యఅతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గెలుపోటములు సాధారణమన్నారు. క్రమశిక్షణతో విజయాన్ని సాధించాలనే తపన ఉండాలన్నారు. గతంతో పోలిస్తే నేటి రోజుల్లో మహిళలు క్రీడల్లో పాల్గొనడం పెరిగిందన్నారు. ఇదే ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్‌కె.రామచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రీడలు అత్యంత ముఖ్యమైనవన్నారు. అవి విజయానికి, క్రమశిక్షణకు, వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తాయన్నారు. విశ్వవిద్యాలయ స్థాయి పోటీలకు ఆతిథ్యమివ్వడం కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. విశిష్ట అతిథులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ అథ్లెటిక్ రన్నర్ రాజ్‌కుమార్‌బాబు, కామాక్షి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అథ్లెటిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ నందిగామ త్రిమూర్తులు, ఆర్ట్స్ కళాశాల అలూమినీ అసోసియేషన్ అధ్యక్షులు ముల్ల మాధవరావు హాజరయ్యారు. నన్నయ యూనివర్శిటీ స్పోర్ట్స్ బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ డాక్టర్ ఎంవిఎస్ఎస్ఎన్.మూర్తి పరిశీలకునిగా హాజరయ్యారు. డాక్టర్ కె.బాలసత్యనారాయణ, డాక్టర్ బివి.నరసింహరాజు, డాక్టర్ పి.మేరీసెలోన్‌రోజ్, ఎస్.నాగరాజు, ఎస్.వీరబాబు, ఎవిడి.ప్రసాదరావు ఎంపిక కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. మొత్తం 50 కళాశాలల నుంచి 450 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

వీధి కుక్కల తరలింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి -గోపాలపురం

కుక్కల తరలింపును పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి, టిడిపి నాయకులు

గోపాలపురంలో వీధి కుక్కల తరలింపునకు పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. 'వీధి కుక్కలతో ప్రజల బెంబేలు' శీర్షికన ఇటీవల ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. సోమవారం గోపాలపురంలో సంచరిస్తున్న వీధి కుక్కలను పట్టుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి వి.అనురాధ తెలిపారు. వీధి కుక్కలు పిల్లలు, పెద్దలపై దాడులకు పాల్పడుతుండటంతో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. పట్టుకున్న శునకాలను గ్రామానికి దూరంగా విడిచిపెడతామన్నారు. దీంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. టిడిపి గ్రామ నాయకులు జ్యేష్ఠ శ్రీధర్, కొడవటి చిన్న వెంకటేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.

అపెస్సా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకట్ ఎన్నిక

ప్రజాశక్తి-గోపాలపురం

ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్ అండ్ స్టాటస్టిక్స్ సబార్డినేట్ అసోసియేషన్(అపెస్సా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జోడాల మాట్లాడారు. ఆదివారం విజయవాడ గొల్లపూడిలో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్ అండ్ స్టాటస్టిక్స్ సబార్డినేట్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయన్నారు. తనతో పాటూ అధ్యక్షులుగా బి.మనోహర్, అసోసియేట్ అధ్యక్షులుగా జివి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ముని కృష్ణయ్యపురుషోత్తమనాయుడుభగవాన్‌దాస్, సంయుక్త కార్యదర్శులుగా మెహబూబ్ బాషా, వీరభద్రరావు, మహేందర్ రెడ్డి, మహిళా కార్యదర్శిగా మాధవి, ట్రెజరర్‌గా నాగరాజు ఎన్నికయ్యారని తెలిపారు. కట్టా శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారని తెలిపారు. దశాబ్దాలుగా పనిచేసిన ప్రమోషన్‌కు నోచుకోని ఎఎస్ఒల సమస్యలపై ప్రణాళికా శాఖ డైరెక్టర్‌తో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

గోకవరంలో 'కోటి సంతకాల సేకరణ'

ప్రజాశక్తి-గోకవరం

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ గోకవరం పాత బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గమన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల పేద, బడుగు, బలహీన వర్గాలకు వైద్య విద్య, వైద్యం అందని ద్రాక్షాలా మారుతుందన్నారు. ఇలాంటి విధానాలను తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దాసరి చినబాబు, వైసిపి నాయకులు సుంకర రమణ, వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సుంకర వీరాబు, వైసిపి మండల అధ్యక్షులు పాటి రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు, ఆహారం అందజేత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని తాడిపర్రులో సోమవారం వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు అన్నదానం చేశారు. గ్రామానికి చెందిన రైతులు గారపాటి సుబ్బారావు, కరుటూరి సత్తియ్య ఆర్థిక సాయంతో భోజనంతో పాటు, దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, పెద్దలు మల్లిన సత్యనారాయణ, వాకలపూడి చంద్రబాబు, సుంకవల్లి కోటియ్య, గారపాటి కష్ణమూర్తి, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు గోపాలపురం విద్యార్థులు

ప్రజాశక్తి - గోపాలపురం

అండర్-14, 17 రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు గోపాలపురం విద్యార్థులు ఆరుగురు ఎంపికయ్యారని జడ్‌పిహెచ్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.వెంకటకనకపద్మ తెలిపారు. సోమవారం దేవరపల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిలో బి. వర్షిత, కె.శ్రీనివాస్, జి.దుర్గానాగేశ్వరరావు, జి.రాజకుమార్, పి.ఈశ్వరసాయి, ఎస్.హెలీనా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు ఇ.రత్నరాజు, టి.సురేష్, డి.అశోక్‌లను ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు, హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పి కొయ్య నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థులకు జవహర్ పరామర్శ

ప్రజాశక్తి తాళ్లపూడి

గాయపడిన విద్యార్థినిని పరామర్శిస్తున్న జవహర్

మండలంలోని వేగేశ్వరపురం కాలేజీ బస్టాండ్ వద్ద ఆకతాయిలు బైక్‌తో ఢీకొన్న ఘటనలో గాయపడిన విద్యార్థులను ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ కెఎస్.జవహర్ సోమవారం పరామర్శించారు. గాయపడిని విద్యార్థులు చికిత్స పొందుతున్న తాళ్లపూడిలోని సాయిస్ఫూర్తి ఆసుపత్రికి వెళ్లి వారితో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జవహర్ అభిమాని తాడిపూడి గ్రామానికి చెందిన నామా సురేంద్ర వైద్యం పొందుతున్న ఒక్కొక్క విద్యార్థికి రూ.2వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎ.రాంబాబు, వేగి సత్యనారాయణ, పసలపూడి సుభాష్ చంద్రబోస్, సిద్దిన రాధాకృష్ణ, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో పదోతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను ఎగ్జామినేషన్స జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎం.అమలకుమారి సోమవారం సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా హెచ్ఎంలకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట మండల విద్యాశాఖ అధికారి కెవిఎస్.రామాంజనేయులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది ఎవి.ఉమామహేశ్వరరావు, ఎం.రమేష్‌రాజు, హెచ్ఎంలు ఎస్.వాసవి, ఎన్.వెంకటరమణ, పి.రమణమూర్తి, సిఆర్‌పి జె.రాజేష్‌కుమార్ ఉన్నారు.

కార్టూ'నిజం'



ప్రజల ఆర్థిక అవసరాలకు భరోసా... శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్

వాణిజ్య గోదావరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మూడు దశాబ్దాలకు పైగా బంగారం, వెండి వస్తువులపై రుణాలు అందిస్తూ ప్రజల నమ్మకాన్ని చూరగొంది శ్రీ వెంకటేశ్వర ఫౌనాన్స్ సంస్థ. చారిత్రాత్మక రాజమహేంద్రవరం నగరం దేవీచౌక్‌లోని ఆంధ్రాబ్యాంకు పక్కన ఉన్న కార్యాలయం కేంద్రంగా తన కార్యకలాపాలను నిర్వహిస్తుంది. అంతే కాకుండా నగరంలోని మెయిన్‌రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం భవనం పక్కన, ప్రకాష్‌నగర్‌లోని పాత ఆంధ్రాబ్యాంకు బిల్డింగ్ పక్కన బ్రాంచ్ కార్యాలయాల ద్వారా కూడా తన సేవలను అందిస్తుంది. ఖాతాదారులకు అనుకూలమైన పనివేళల్లో అంటే ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ సేవలందిస్తుంది. ఈ సంస్థలో వడ్డీ 50 పైసల నుంచి ప్రారంభమవుతుంది. బంగారు, వెండి ఆభరణాలపై గరిష్టంగా 90 శాతం వరకూ అప్పు అందిస్తుంది. రూ.2వేల వరకూ రూపే కార్డుల ద్వారా ఛార్జీలు లేకుండా స్వైపింగ్ సౌకర్యం కల్పించింది. రూ.10 నుంచి ఎంత మొత్తమైనా జమ చేసుకునే అవకాశాన్ని ఖాతాదారులకు ఇచ్చింది. గ్రాముపై గరిష్ట మొత్తంలో రుణాలు అందించడం సంస్థ ప్రత్యేకత. నామినీ సౌకర్యంతో రుణాలు ఇస్తుంది. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ ఏదైనా ఒక గుర్తింపు కార్డుతో రుణ సౌకర్యం కల్పిస్తుంది. పాన్ కార్డు ఉన్నవారు తప్పనిసరిగా జిరాక్స్ ఇవ్వాల్సి ఉంటుంది. డెబిట్, క్రెడిట్ మరియూ ఆన్‌లైన్ సౌకర్యాన్ని కల్పించింది. ఒక వ్యక్తికి అపరిమితమైన మొత్తంలో బంగారంపై అంటే కనిష్టంగా రూ.100 నుంచి గరిష్టంగా రూ.కోటి వరకూ కమర్షియల్ రుణాలను అందిస్తుంది. ఇతర సంస్థల్లో బంగారపు వస్తువుల తాకట్టుపై ఉన్న అప్పును ఉచితంగా బదిలీ చేసుకునే సౌకర్యం శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ సొంతం.

నమ్మకానికి చిరునామా...

34 ఏళ్లుగా ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నామంటే ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకమే కారణం. అంతే నమ్మకంతో మేము కూడా సేవలు అందిస్తున్నాము. అత్యవసర సమయాల్లో ప్రజల ఆర్థిక అవసరాలను కొంత మంది సొమ్ము చేసుకుంటున్నారు. కాని మేము మాత్రం అతితక్కువ వడ్డీకి బంగారు నగలపై 90శాతం వరకూ రుణం అందిస్తూ వారి ఆర్థిక అవసరాలను తీరుస్తున్నాం. రూ.10 నుంచి ఎంత మొత్తమైనా జమ చేసుకునే వెసులుబాటును ఖాతాదారులకు కల్పించాం. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని ఇకముందూ కొనసాగించాలి, రానున్న కాలంలో మా సేవలను మరింత విస్తృత పరచడంలో ఇలాగే సహకరించాలి.

- రావిపాటి మదనగోపాలస్వామి, శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్ అధినేత

ప్రజాశక్తి
www.prajasakti.com

దళిత మహిళలపై దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలో దళిత మహిళలపై పెత్తందారులు దాడి చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాలివి. మండలంలోని చేబ్రోలు ఆదర్శ కాలేజీ సమీపంలో తిరగటి కుమారికి చెందిన మూడు సెంట్ల భూమిలో సోమవారం జ్యోతుల వీరబాబు తను అనుచరులు ఐదుగురుతో కలిసి ఫెన్సింగ్ వేశారు. దీంతో ఉదయం తిరగటి కుమారి, అక్క కడారి చక్రమ్మ, బావ కడారి శ్రీను మా స్థలంలో ఫెన్సింగ్ ఎందుకు వేసారని అడగగా జ్యోతుల వీరబాబు వారి అనుచరులు ఐదుగురు కలిసి విచక్షణారహితంగా మహిళలను చూడకుండా చేతులతో కాళ్లతో ఎక్కడి పడితే అక్కడ కొడుతూ ఇనుప రాడ్లతో దాడికి ఎగబడ్డారు. ఈ దాడిలో ఇద్దరికి గాయాలయ్యాయి దీనిపై తిరగట్టి కుమారి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మహిళలపై విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని దళిత సంఘాల నాయకులు ఖండవల్లి లోవరాజు తీవ్రంగా ఖండించారు. దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేరాలు ఘోరాలు

మహిళ మెడలో పుస్తెలతాడు అపహరణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని కుండళేశ్వరంలోని కుండళేశ్వరుని దేవస్థానానికి వచ్చిన ఒక యాత్రికురాలు మెడలోని ఏడు కాసుల బంగారు పుస్తెల తాడును బైక్‌పై వచ్చిన దుండగుడు లాక్కుపోయారు. తూర్పు గోదావరి జిల్లా నలజర్ల మండలం చోడవరం నుంచి కుండళేశ్వరుని దర్శనానికి 40 మంది భక్తులు ఆర్యవైశ్య సంఘం తరపున బస్సులో వచ్చారు. దర్శనం అనంతరం వారు గుడి నుంచి పుష్కర ఘాట్ వైపు నడుచుకుంటూ వస్తుండగా మోటార్ సైకిల్‌పై వచ్చిన అగంతకుడు గుళ్లపూడి రత్నకుమారి మెడలో ఉన్న ఏడు కాసుల బంగారు పుస్తెలతాడును లాక్కొని పారిపోయాడు. సంఘటనతో ఉలిక్కిపడిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. బాధితురాలు గుళ్లపూడి రత్నకుమారి, స్థానికుల నుంచి వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన భక్తులను లక్ష్యంగా చేసుకుని దొంగలు ఈ దారుణానికి పాల్పడడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న బస్సు, లారీ

ప్రజాశక్తి-పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో సోమవారం బస్సు, లారీ ఎదురు ఎదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ప్రమాదానికి గురైన వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో సామర్లకోట-ప్రత్తిపాడు రహదారిలో వాహనాలు నిలిచిపోయాయి. ఎస్ఐ వి.మౌనిక సంఘటనా స్థలానికి వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

హత్య కేసులో జీవితఖైదు

ప్రజాశక్తి- గోకవరం

హత్య కేసులో నిందితునిపై నేరం రుజువు కావడంతో జీవితఖైదు, రూ.15వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోకవరం మండలం బాలాజీ పేటకు చెందిన విరోధి శ్రీను భార్యతో బలిజ శ్రీను వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. ఈ క్రమంలో విరోధి శ్రీనును అడ్డు తొలగించాలనుకున్నాడు. 2020 డిసెంబర్ 30న తెల్లవారుజామున 5:30 గంటలకు పొలం పనులు నిమిత్తం రంప ఎర్రంపాలెం తోటలోకి తీసుకెళ్లి హత్య చేశాడు. మృతిని సోదరుడు అప్పారావు గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ చెన్నారావు కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిందితుడు బలిజ శ్రీనును అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ మేరకు ఛార్జ్ షీటు దాఖలు చేశారు. నేరం రుజుకు కావడంతో జీవితఖైదు, జరిమానా విధించారని డిఎస్‌పి శ్రీకాంత్, సిఐట సత్యకిషోర్, ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.

బైకు దహనంపై కేసు నమోదు

గోపాలపురం : బైకుకు నిప్పు దహనం చేసిన ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. గత నెల 27వ తేదీన అర్ధరాత్రి మండలంలోని కొవ్వూరుపాడు గ్రామంలో జొన్నాడ మురళి ఇంటి వద్ద ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై డీజిల్ పోసి దగ్ధం చేశారు. బైకు యజమాని దీనిపై ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు.

కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

కుక్కల దాడిలో గాయపడిన బాలుడు సోమవారం మృతి చెందాడు. మండలంలోని కొడవలి గ్రామానికి చెందిన కొలిపే నాగేశ్వరరావు, రత్నం కుమారుడు కులిపే భరత్ (3)ను నెల రోజుల క్రితం ఇంటి బయట ఆడుకుంటుండగా కుక్క కరిచింది. దీంతో వెంటనే ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌లో చేర్చగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందాడు.

బాలిక కిడ్నాప్ కలకలం

ప్రజాశక్తి - అమలాపురం

పట్టణంలో సోమవారం బాలిక కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. స్థానిక ఐమైండ్స్ పాఠశాలలో చదువుతున్న కముజు నిషిత (10)ను గుర్తు తెలియని వ్యక్తి అపహరించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా, ముంగండకు చెందిన బాలిక దూరపు బంధువు మట్టపర్తి మీరాసత్యమూర్తి(చంటి) బాలికను కిడ్నాప్ చేసినట్లు గుర్తించారు. చంటిపై గతంలో పలు నేరారోపణలు ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. కిడ్నాపర్ చంటి కాకినాడలోని ఓ మొబైల్ దుకాణంలో మొబైల్ ఫోన్ కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో ఆ బాలిక ఏడవడంతో చంటి మొబైల్ ఫోన్, సిమ్ కార్డును అక్కడే వదిలి పాపను తీసుకుని పరారైనట్లు తెలిపారు. ఈ ఘటనపై అమలాపురం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు ప్రారంభించారు. పాపను సురక్షితంగా రక్షించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి.

ఆక్యుపేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌ను తప్పని సరిగా పొందాలని, తరువాతనే ఆయా భవనాల్లోకి అడుగుపెట్టాలని కమిషనర్ రాహుల్ మీనా యజమానులకు స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్డు, గాదాలమ్మనగర్, పేపర్ మిల్లు పరిసర ప్రాంతాల్లోని పలు భవనాలను ఆయన పరిశీలించారు. జిఒ 119కు లోబడి నిర్మించిన రెండు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ల ఆక్యుపెన్సీ ఫైళ్లను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అపార్టుమెంట్‌తో పాటు భూగర్భ జలాల పెంపు కోసం నిర్మించిన వర్షపు నీటి గుంతలు పరిశీలించారు. భవన ఎత్తు, సెట్ బ్యాక్‌లు, అపార్టుమెంట్ యాక్సెస్ కలిగిన రహదారి వెడల్పులను పరిశీలించారు. పట్టణ నిర్మాణ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు ఉన్నాయా లేదా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పరిపాలన నిబంధనలను క్రమంగా పాటిస్తూ పట్టణ ప్రణాళికకు అనుగుణంగా భవన నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తే నిబంధనల మేరకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ సిటీ ప్లానర్ పి.శ్రీనివాస్, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

భవనాలను పరిశీలిస్తున్న కమిషర్ రాహుల్ మీనా

ఏడేళ్లుగా మురుగులోనే రాకపోకలు

డ్రెయినేజీల ఆక్రమణలే కారణం
ప్రయాణికులు, విద్యార్థుల ఇబ్బందులు

ప్రజాశక్తి - గోపాలపురం

ఏడేళ్లుగా మురుగునీటిలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు దొండపూడి, రాజంపాలెం గ్రామస్తులు. కొయ్యలగూడెం-పోలవరం రోడ్డుకు ఇరువైపులా ఈ గ్రామాలు ఉంటాయి. పోలవరం మండలంలోని పలు గ్రామాలకు, చుట్టుపక్కల ఏజెన్సీ గ్రామాలకు ఇదే ప్రధాన సెంటర్. దొండపూడి గ్రామం నుంచి వచ్చే వర్షపు నీరు, డ్రెయినేజీల మురుగునీరు రాజంపాలెం గ్రామం మీదుగా వెళ్లేదు. ఏడేళ్ల క్రితం దొండపూడి-రాజంపాలెం రోడ్డుకిరువైపులా డ్రెయినేజీలకు ఆక్రమణలకు గురయ్యారు. ప్రస్తుతం దీనిపై శాశ్వత నిర్మాణాలు ఉన్నాయి..రోడ్డు క్రాసింగ్ వద్ద ఉన్న పైపులు నుంచి నీరు వెళ్లకుండా పూడ్చి వేశారు. అప్పటి నుంచి డ్రెయినేజీ నీరు రోడ్డుపై నుంచే వెళ్తుంది. సుమారు 50 మీటర్ల వరకు రోడ్డుమీద మురుగునీరు నిత్యం పారుతూనే ఉంటుంది. చుట్టుపక్కల గ్రామాలకు, తాళ్లపూడి, కొవ్వూరు, రాజమహేంద్రవరం వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి. రాజంపాలెంలో ఉన్న హైస్కూల్‌కు వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇదే రోడ్డు మార్గంలో వెళ్లాల్సి ఉంది. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వేగంగా వెళుతున్న సమయంలో ఆ మురుగునీరు మీద పడి యూనిఫాం దుస్తులు తడుస్తున్నాయని, దుర్వాసనతో అవస్థలు పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. దీనిపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రెయినేజీ మురుగునీటిలోనే రాకపోకలుసాగిస్తున్న విద్యార్థులు, ప్రయాణికులు

గత ప్రభుత్వంలో రాజంపాలెం నుంచి గంగోలు వరకు బిటి రోడ్డు వేశారు. రాజంపాలెంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సమయంలో గ్రామస్తులు డ్రెయినేజీ సమస్యలను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకెళ్లారు. మురుగునీరు రోడ్డు కింద నుంచి వెళ్లేందుకు పైపులైను ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. అయితే పలువురు నాయకులు ఒత్తిడితో ఆ పనులు అర్థాంతరంగా ఆపేశారు. అప్పటి నుంచి నేటి వరకు దొండపూడి బస్టాండ్ వెనుక మురుగునీరు రోడ్డుపైనే పారుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మురుగులో నడిచి వెళ్లలేకపోతున్నాం

రోడ్డుపై డ్రెయినేజీ నీటిలో రోజూ నడిచి వెళ్లాల్సి వస్తుంది. మురుగునీరు కావడంతో తీవ్ర దుర్వాసన వస్తుంది. వర్షాల సమయంలో మరింత దారుణంగా ఉంటుంది. వాహనాలు వెళ్లినప్పుడు నీరు చెదిరి శరీరంపై పడుతుంది. దీంతో బట్టలు పాడవుతున్నాయి. మళ్లీ ఇంటికి వెళ్లి మార్చుకు రావాల్సి వస్తుంది. మురుగునీరు లేకుండా చర్యలు తీసుకోవాలి.

- ఎం.ప్రశాంత్, 10వ తరగతి, రాజంపాలెం హై స్కూల్

అధికారులు చర్యలు తీసుకోవాలి

దొండపూడి నుంచి రాజంపాలెం హై స్కూల్‌కు వెళ్తున్న ప్రధాన దారిపైనే డ్రెయినేజీ మురుగునీరు ప్రవహిస్తుంది. సుమారు 100 మీటర్ల మేర మురుగునీటిలోనే స్కూల్‌కు వెళ్లాల్సి వస్తుంది. దుర్వాసనతో మురుగునీటిలో నడవలేకపోతున్నాం.. పాఠశాలకు వెళ్లేందుకు వచ్చేందుకు చాలా అవస్థలు పడుతున్నాం. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- కె.భవ్యదుర్గ, 10వ తరగతి, రాజంపాలెం హైస్కూల్

రక్షణ గోడలు లేక రోడ్డుకు సమాంతరంగా ఉన్న వంతెన

ప్రమాదకరంగా వంతెన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని రెడ్డి చెరువు గ్రామంలో ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. వంతెనకు ఉండే రక్షణ గోడలు, రోడ్డు కంటే కిందకు ఉండడంతో ప్రమాదభరితంగా మారియి. వాహనదారులు ఆదమరుపుగా ఉంటే ఇక్కడ ప్రమాదం బారిన పడక తప్పదు. వంతెన నిర్మించాలని అధికారులకు, పాలకులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలిపారు.

మార్గదర్శకులు ముందుకు రావాలి

ప్రజాశక్తి - గోపాలపురం

పేదరికాన్ని రూపుమాపేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారిని పి.భాగ్యవతి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాల్లో ఎంపిడిఒ రాజ్‌మనోహర్ అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పి4పై చర్చించారు. ఈ సమావేశంలో భాగ్యవతి మాట్లాడారు. మండలంలో 3,998 మందిని బంగారు కుటుంబాలుగా గుర్తించామన్నారు. ఆ కుటుంబాల ప్రత్యేక అవసరాలు గుర్తించి వారికి సాయం అందించడం కోసం అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.సుజాత, పిఆర్ ఎఇ జి.పవన్, సిడిపిఒ మమ్మీ, ఎపిఎం రోజ్‌మాణిక్యం, ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, నిర్వాహకులు

ఉత్సాహంగా చెకుముకి టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల జడ్‌పిహెచ్ ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను సోమవారం నిర్వహించారు. మండలంలోని వివిధ హైస్కూల్స్‌కు చెందిన విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ప్రకాష్‌రావు పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు మొదటి, నల్లజర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ద్వితీయ, అనంతపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి-2 భగవతి దేవి, విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కోమలి చిత్ర, ఉపాధ్యాయులు కె.మహంకాళిరాజు, సిహెచ్‌ఎస్ మనోహర్ కుమార్, ఎం.స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వన సమారాధనలో పాల్గొన్న వేణు, నాయకులు, తాడాల దంపతులు

సంప్రదాయాల్లో భాగమే వనసమారాధనలు

ప్రజాశక్తి-కడియం

కార్తీక వన సమారాధన మన సంప్రదాయాల్లో భాగమేనని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని బుర్రిలంక ఈశ్వర ఫామ్ నర్సరీ అధినేత, టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తడాల విష్ణుచక్రవర్తి, రాజరాజేశ్వరి దంపతులు సమక్షంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం సోమవారం జరిగింది. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. తొలుత ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా, రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, వైసిపా రాజమండ్రి పార్లమెంటరీ నాయకులు డాక్టర్ గూడూరు శ్రీనివాసు, రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వరరావు, వైసి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, మండల అధ్యక్షులు యాదవ సతీష్‌చంద్రస్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కీర్తి చేకూరితో కైవల్యరెడ్డి, ఆమె తల్లిదండ్రులు

కైవల్యరెడ్డికి కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆస్ట్రోనాట్ అభ్యర్థి కైవల్యరెడ్డిని కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు. కైవల్య రెడ్డి సోమవారం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కైవల్య రెడ్డి సాధన రాష్ట్రానికే గర్వకారణమన్నారు. అంతరిక్ష రంగంలో మహిళగా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కైవల్య తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహం, కషి ప్రత్యేకంగా ప్రశంసించారు.

సేంద్రియ సాగు శ్రేయస్కరం

ప్రజాశక్తి-కొవ్వూరు

సేంద్రియ వ్యవసాయం శ్రేయస్కరమని, ఈ విధానం ద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవచ్చని ఆర్‌డిఒ రాణి సుస్మిత అన్నారు. కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం భూమాత రక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడారు. రసాయన ఎరువులు అధికంగా వాడటంవల్ల పర్యావరణంతో పాటు మానవ జీవనశైలి దెబ్బతింటుందన్నారు. ఆర్గానిక్ ఫార్మింగ్ వల్ల ఆరోగ్యవంత మైన పంటలను పండించొచ్చన్నారు. ఎరువులు, పురుగు మందులు వాడకం తగ్గించుకోవడం ద్వారా భూమిని సంరక్షించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. కేన్సర్ వ్యాప్తికి అధిక ఎరువుల వాడకమే ప్రధాన కారణమన్నారు. డివిజనల్ వ్యవసాయ అధికారి సిహెచ్.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

'ప్రజా ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి చేపట్టిన ప్రజా ఉద్యమం పోస్టర్‌ను బొమ్మూరులోని వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ సోమవారం ఆవిష్కరించారు. 12వ తేదీ ఉదయం 9 గంటలకు జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తదితరులు

12న జాబ్ మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

'వికాస' ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఉదయం 9.30గంటలకు హెచ్‌సిఎల్(స్మార్ట్ బ్రెయిన్స్) ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెట్‌వర్క్ ఇంజినీర్, డెస్క్ టాప్ ఇంజినీర్, ఎల్-1 సపోర్ట్, డేటా సెంటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని కలెక్టర్ కీర్తి చేకూరి ప్రకటనలో పేర్కొన్నారు. రాజమహేంద్రవరం రూరల్‌లోని హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా గల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని వికాస కార్యాలయంలో ఈ జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిటెక్, బిసిఎ, బిఎస్‌సి(కంప్యూటర్స్), ఎంసిఎలో 2019 నుంచి 2025లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపికైన వారికి ఆరు నెలల పాటు సంస్థ శిక్షణ ఇస్తుందని తెలిపారు. ఈ శిక్షనా సమయంలో ఎంపికైన ఏడాదికి రూ.2.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలు వరకు స్టయిఫండ్ ఇస్తారని తెలిపారు. శిక్షణ అనంతరర ఏడాదికి రూ.3.5 లక్షల నుంచి రూ.3.8 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్, జిరాక్సు సర్టిఫికెట్లతో జాబ్ మేళాకు సకాలంలో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 7660823903 నెంబర్‌ను లేదా www.vikasajobs.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆమె సూచించారు.

'స్వర్ణ పంచాయతీ'లో ఇంటి పన్నుల చెల్లింపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

'స్వర్ణ పంచాయతీ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇంటి పన్నులను మరింత సులభతరంగా చెల్లించొచ్చని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కలెక్టరేట్‌లో 'ఇంటి పన్ను చెల్లింపుల అవగాహన పోస్టర్ ఆవిష్కరణ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కొత్త విధానం ద్వారా ఫోన్‌లో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఇంటి పన్నులను సులభంగా చెల్లించొచ్చన్నారు. వెంటనే రశీదు ఫోన్‌లోనే అందుతుందని తెలిపారు. ఇకపై గ్రామ కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రజలు సొంతంగా ఇంటి నుంచే పన్నులు చెల్లించే సౌకర్యం లభిస్తుందన్నారు. జిల్లాలో గత రెండు నెలల్లోనే రూ.73 లక్షల మేర పన్నులు ఈ విధానం ద్వారా చెల్లించారన్నారు. ఈ విధానం ద్వారా పన్నుల చెల్లింపులో పారదర్శకత, కచ్చితత్వం భద్రత పెరిగాయన్నారు. ఇంటి పన్నుల చెల్లింపుల వివరాలు, చెల్లించిన మొత్తం, రశీదు అన్నీ ఆన్‌లైన్‌లోనే సులభంగా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జెసి వై.మేఘస్వరూప్, డిపిఒ వి.శాంతమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి వి. శాంతమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంటి పన్ను చెల్లింపుల విధానం వివరించారు. ఇంటి పన్నులు చెల్లించడానికి లింక్ https://swarnapanchay-at.apcfss.in 'మీ ట్యాక్స్ - మీకు భరోసా' నినాదంతో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు.

సర్టిఫికెట్ పడిపోయినది

ది. 02-11-2025న గిడ్డి ఈశ్వర్ బాబు, తండ్రి: సూర్యనారాయణ, కాట్రేనికోన మండలం, చెయ్యేరు పంచాయతికి చెందిన నేను 1994లో 10వ తరగతి పూర్తి చేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము మోటారు సైకిల్‌పై ఇంటి నుండి కాట్రేనికోన సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్క్ లిస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. వెంటనే మార్కుల లిస్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: **గిడ్డి ఈశ్వర్‌బాబు**
తండ్రి సూర్యనారాయణ,
చెయ్యేరు అగ్రహారం, డోర్ నెంబర్. 7-7,
గిడ్డివారి పేట, కాట్రేనికోన మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.87901 49608

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 471 of 2025 in ARBITRATION CASE No.1111 of 2022
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ-5 బ్రాంచ్ తరపున రికవరీ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ దుర్గాప్రసాద్ పి.ఎస్.ఆర్., వయస్సు 40 సం॥లు, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...**డి.హెచ్.ఆర్**
మరియు
శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ట్రాన్స్‌పోర్ట్ తరపున ప్రొప్రయిటర్ చిట్టూరి నాగరాజు అండ్ అదర్స్ ...**జె.డి.ఆర్స్**
టు
జె.డి.ఆర్-2: వాసంశెట్టి శ్రీనివాసరావు, భర్త: తాతారావు, వయస్సు: 40 సం॥లు, వ్యాపారం, డోర్ నెం.1-56, దుర్గ గుడి వద్ద, వలసపాకల, కాకినాడ, కాకినాడ జిల్లా, కాకినాడ జె.సి.జె.సి.లిమిట్స్

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 2వ జె.డి.ఆర్./ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 43 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 2వ జె.డి.ఆర్. అయిన మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. **17-11-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, పిల్లి రేవతిదేవి, అడ్వకేట్స్,
కాకినాడ — మహమ్మద్ ఆలీ వీధి, గాంధీనగర్,
ది.11-11-2025 — కాకినాడ. సెల్: 94944 85234

SUMMONS
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE: KAKINADA
A.S.No.74 of 2025
Between :
Aradadi Suryavathi ..Appellant/Plaintiff
and
1) Pesangi Krishna Veni
2) Pesangi Padmaraju
3) Pesangi Sivamani ...Respondents/Defendants
To,
Pesangi Padmaraju, S/o. (late) Lovaraju, aged 25 years, R/o.Door No. 44-15-56, Lane of Opp. Rampam Mill, Nagarajupeta, Jaganadhapuram, Kakinada, Kakinada Urban, East Godavari District. **(Respondent No.2)**

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **17-11-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:04-11-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

In the Court of the III Additional District Judge at Kakinada
O.S. No. 86/2018
Between:
Anupoju Satyanarayana ***...Plaintiff***
AND
Mathurthi Ratna Kumari & others ***...Defendants***
To:
D-6: Mathurthi Brahmaji, S/o. (late) Satyanarayana, R/o. Inam, Tallarevu Mandal, Kakinada District.
D-7: Mathurthi Govindamma @ Padma, W/o. (late) Vara Prasadu, House wife, Tallarevu, Tallarevu Mandal, Kakinada District.
D-10: Girijala Varalakshmi, W/o. Nageswara Rao, House wife, Tanuku, Tanuku Mandal, West Godavari District.
D-13: Pedapati Baby, W/o. Achari, House wife, Marteru, Tanuku Mandal, West Godavari District.

పై నెంబరు దావాలో 6వ, 7వ, 10వ మరియు 13వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-11-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వి.నరసింహారావు, అడ్వకేట్
కొత్తపేట, సెల్: 9849083925

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
__ఐ.ఏ.నెం.608 / 2023__
__ఐ.ఏ.నెం.572 / 2019__
__ఐ.పి.నెం.7 / 2004__
పిటిషనర్స్: కొప్పన చిన రాముడు అనే బులి రామన్న (డైడ్) వగైరా
రెస్పాండెంట్స్: పిల్లా సీతాలక్ష్మి వగైరా
To:
8వ రెస్పాండెంట్:
ఎలుగుబంటి కన్నయ్యమ్మ, భర్త: సుబ్బారావు, వేమగిరి, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు ఐ.ఏ. నెం. 572/2019 లో చనిపోయిన 1వ పిటిషనర్‌నకు 2 నుండి 4 పిటిషనర్స్‌లను వారసులుగా చేర్పించమని పై నెంబరు ఐ.ఏ. నెం. 608/2023 దాఖలు చేసినందున, అందులో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.13-11-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడమగును.

జి.వి.ఎస్.నారాయణ
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, పెద్దాపురం.
సెల్:9848064121

మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
__ఐ.ఏ.నెం.609 / 2023__
__ఐ.ఏ.నెం.573 / 2019__
__ఐ.పి.నెం.7 / 2004__
పిటిషనర్స్: కొప్పన చిన రాముడు అనే బులి రామన్న (డైడ్) వగైరా
రెస్పాండెంట్స్: పిల్లా సీతాలక్ష్మి వగైరా
To:
8వ రెస్పాండెంట్:
ఎలుగుబంటి కన్నయ్యమ్మ, భర్త: సుబ్బారావు, వేమగిరి, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు ఐ.ఏ. నెం. 573/2019 లో చనిపోయిన 1వ పిటిషనర్‌నకు 2 నుండి 4 పిటిషనర్స్‌లను వారసులుగా చేర్పించమని పై నెంబరు ఐ.ఏ. నెం. 609/2023 దాఖలు చేసినందున, అందులో మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.13-11-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడమగును.

జి.వి.ఎస్.నారాయణ
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, పెద్దాపురం.
సెల్:9848064121

మహారాజశ్రీ ఏజెంట్ టు గవర్నమెంట్- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వారి కోర్టు నందు
O.S. No 56 / 2020
BETWEEN:
యం.ఆర్.కె. చౌదరి ...వాది
మరియు
డి13) లక్ష్మీ సుభద్ర
డి15) యం. సురేష్ కుమార్ మరియు ఇతరులు ...ప్రతివాదిలు
TO,
డి13) లక్ష్మీ సుభద్ర, భర్త: లేటు యం. రామారావు, వయస్సు: 70 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: గన్నవరం గ్రామం, ఎటపాక మండలం, తూ.గో. జిల్లా
డి15) యం. సురేష్ కుమార్, తండ్రి: లేటు యం. రామారావు, వయస్సు: 50 సం॥లు, వృత్తి: ప్రైవేట్ సర్వీస్, నివాసం: తోటపల్లి గ్రామం, ఆదిత్య కాన్వెంట్ ఎదురు, ఎటపాక మండలం, తూ.గో. జిల్లా

వాది మీపై పైన తెలిపిన పార్టిషన్ దావా దాఖలు చేసియున్నారు. దావాపై మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మీరు ది:21-11-2025 తేదీన ఉదయం 10:30 గం॥లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు చెప్పుకోగలరు. లేనియెడల మీ పరోక్షములో తీర్మాణం చేయబడు తుందని తెలియజేయడమైనది.
వాయిదా : 21-11-2025
//కోర్టు వారి అనుమతితో//
కొత్తగూడెం — ఇట్లు
08-11-2025 — **లక్కినేని సత్యనారాయణ**
న్యాయవాది, కొత్తగూడెం
సెల్: 9440144989